



# తెలంగాణ చౌరస్తా
తెలుగు దిన పత్రిక

epaper.telanganachowrasta.com
www.telanganachowrasta.com

సంపుటి: 02
సంచిక:38

24 క్యారెట్లు 155,400.00 | కిలో వెండి 2,55,000.00 | chourastha Digitals | 24.09.2026 గురువారం, హైదరాబాద్





## యూపీఐపై చార్జీతో రగడే..

- అమెరికా ఆదేశాలతో మోడీ సర్కార్ దూకుడు
- డిజిటల్ చెల్లింపుల నిర్వహణకు
- ఖర్చు అవసరమంటున్న కేంద్రం
- రాజకీయంగా పెద్ద సవాలే..విశ్లేషకులు
- దేశంలోని చిరు వ్యాపారులపై కొత్త భారం
- ప్రభుత్వ నిర్ణయంపై వారిలో ఆగ్రహం

**న్యూఢిల్లీ, తెలంగాణ చౌరస్తా :** యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆర్థిక, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. యూపీఐ వ్యవస్థను నిర్వహించడం, భద్రత కల్పించడం, సాంకేతికంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం కోసం భారీగా ఖర్చు అవుతోందని ప్రభుత్వం చెప్తోంది. వ్యక్తుల మధ్య జరిగే సాధారణ లావాదేవీలకు చార్జీ ఉండదని, పరిమిత స్థాయిలో కొన్ని వ్యాపార లావాదేవీలకే ఎండీఆర్ వర్తిస్తుందని తన నిర్ణయాన్ని సమర్థించుకునే

।మిగతా 2 లో।

## యాదాద్రి విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయి ఉత్పత్తి జరగాలి

- జీ9 బొగ్గు కొనుగోలును వెంటనే చేపట్టండి
- మహనది, కోల్ ఇండియాతో చర్చలు జరపండి
- ఎంసీహెచ్ఆర్డీలో ఉప ముఖ్యమంత్రితో కలిసి విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



2లో

# జూరాల కాల్వలకు సాగునీరు విడుదల

## డీకే శివకుమార్‌కు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు

- తెలంగాణకు నీరు విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం
- ఫలించిన రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలు
- విడతలవారీగా 3 టీఎంసీలను ఇవ్వడానికి హామీ
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్,
- ఇరిగేషన్ అధికారులతో పాలమూరు ప్రజాప్రతినిధుల భేటీలో నిర్ణయం



2లో


ఎల్‌నినోతో ఏర్పడిన నీటిఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన బాటపట్టిన జూరాల ఆయకట్టు రైతులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి శుభవార్త అందింది. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలతో నీటివిడుదలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక సర్కార్ సానుకూల స్పందనతో జూరాల కాల్వలకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు.



తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో

## తీరం దాటనున్న వాయుగుండం

- పలు జిల్లాల్లో అతిభారీ వర్షా లు కురిసే ఛాన్స్
- కొన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
- భారత వాతావరణ కేంద్రం
- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- ఈనెల 26న ఉత్తర తెలంగాణలో భారీ వర్షా లు



2లో



## డోర్ డెలివరీ...మీ సేవ సర్వీసులు

- సేవలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు
- పోర్టల్ ద్వారా స్లాట్‌ను బుక్ చేసుకుంటే ఇంటి వద్దకే ఎగ్జిక్యూటివ్
- ఇందుకోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు,
- మీ సేవ వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాం

2లో








## కాంగ్రెస్ వైఫల్యం వల్లే కరెంటు కోతలు

### బొగ్గు కొరతతో థర్మల్ విద్యుత్ ప్లాంట్ల మూత

- జెన్‌కోకు నాసిరకం బొగ్గు సరఫరా
- నీటి కొరత వల్ల జల విద్యుత్ కేంద్రాలు కూడా విద్యుత్ ఉత్పత్తి లేదు
- తెలంగాణ ప్రజలకు కరెంట్ విలాస వస్తువు కాదు..జీవనరేఖ
- రూ.2,900 కోట్ల నష్టం నేడు పవర్‌ప్లాంట్ల సందర్శన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం వల్లే కరెంటు కోతలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. బొగ్గు కొరత కారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిలిపేస్తున్నారని అన్నారు. నీటి కొరత వల్ల జల విద్యుత్ కేంద్రాలు కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోతున్నాయని చెప్పారు. ఇప్పుడే విద్యుత్ కోతలు ఇలా ఉంటే వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ కేంద్రాల వద్ద వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు గురువారం ఆరు బీఆర్ఎస్ బృందాలు రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్లు, సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించనున్నాయని వెల్లడించారు.

తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో

# కాంగ్రెస్ వైఫల్యం వల్లే కరెంటు కోతలు

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో :**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం వల్లే కరెంటు కోతలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. బొగ్గు కొరత కారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిలిపేస్తున్నారని అన్నారు. నీటి కొరత వల్ల జల విద్యుత్ కేంద్రాలు కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోతున్నాయని చెప్పారు. ఇప్పుడే విద్యుత్ కోతలు ఇలా ఉంటే వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ కేంద్రాల వద్ద వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు గురువారం ఆరు బీఆర్ఎస్ బృందాలు రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్లు, సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించనున్నాయని వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కరెంట్ విలాస వస్తువు కాదనీ, జీవనరేఖ అని అన్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, ఐటీ రంగం, గృహ అవసరాలు అన్నింటికీ విద్యుత్ అత్యంత కీలకమని చెప్పారు. విద్యుత్ సమస్యపైనే తెలంగాణ మలిదశ ఉద్యమానికి పునాది పడిందని గుర్తుచేశారు. 'ఎల్‌నినో కాదు.. ఎల్ కాంగో' విద్యుత్ సంక్షోభానికి ఎల్‌నినో ప్రభావం కారణం కాదనీ, ఎల్ కాంగో (కాంగ్రెస్) ప్రధాన కారణమని కేటీఆర్ విమర్శించారు. విద్యుత్ సంక్షోభానికి సింగరేణి బొగ్గు సరఫరా వ్యవస్థ కూడా ఒకటని అన్నారు. సింగరేణితో సర్కార్ ఫుట్‌బాల్ సింగరేణి సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఫుట్‌బాల్ ఆట ఆడుతున్నదని కేటీఆర్ అన్నారు. సింగరేణితో కార్మికులు, రైతులు, ప్రజలు ఆటలాడే పరిస్థితి రావొద్దని కోరారు. సింగరేణిలో సైట్ విజిటేషన్ సర్టిఫికెట్ల పేరుతో అక్రమాలు, సోలార్ పవర్ టెండర్లలో అవకతవకలు జరిగాయని విమర్శించారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి 2023-24లో 70 మిలియన్ టన్నుల నుంచి 2025-26లో 58 మిలియన్ టన్నులకు ఎందుకు పడిపోయిందని ప్రశ్నించారు. వ్యవసాయానికి ఆరు గంటల కరెంటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయానికి ఆరు గంటలకు మించి కరెంట్ సరఫరా కావడం లేదని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు 'కాంగ్రెస్ అధికారంలో ఉంటే కరెంటు ఉండదని కేటీఆర్ అన్నారు. అదే ఇప్పుడు నిజమైందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలోనూ రైతులు విద్యుత్ కోతలపై రోడ్డెక్కారని గుర్తు చేశారు. విద్యుత్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆరు బీఆర్ఎస్ బృందాలు గురువారం పవర్ స్టేషన్లను సందర్శిస్తాయని చెప్పారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్, భూపాలపల్లిలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చెన్నూరు నియోజకవర్గం జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, అనిల్ జాదవ్‌ల బృందం సందర్శిస్తుందని వివరించారు. హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే వివేకానందగౌడ్ పరిశీలిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు తాటికొండ రాజయ్య, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, ఎల్ రమణ, ఎమ్మెల్యేలు కెపి వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఎ జీవన్‌రెడ్డి, బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గణేష్ ఉత్సవ వీడ్కోలు వేడుకలు

- చిన్నారుల భరతనాట్యంతో మంత్రముగ్ధులైన ప్రొఫెసర్స్ కాలనీ వాసులు

**హన్మకొండ, తెలంగాణ చౌరస్తా:**

ప్రొఫెసర్స్ కాలనీలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన వీడ్కోలు, నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో పాటు సాంస్కృతిక వైభవాన్ని సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన అద్భుతమైన భరతనాట్య ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ముఖ్యంగా కేవలం నాలుగు సంవత్సరాల వయస్సు నుంచే నాట్యాన్ని అభ్యసిస్తున్న చిన్నారులు, తమ హావభావాలు, లయ, తాళం, అభినయంతో అద్భుతమైన నృత్యాన్ని ప్రదర్శించి కాలనీ వాసులను ఆకట్టుకున్నారు. పది మంది చిన్నారులు సమిష్టిగా చేసిన నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ఆనందంతో చప్పట్లతో అభినందించారు.చిన్నారుల ప్రతిభను చూసి ముచ్చటపడిన కాలనీ వాసులు, "వయసు చిన్నదైనా ప్రతిభకు హద్దులు లేవు" అన్నట్లుగా వారి నాట్య ప్రతిభను ప్రశంసించారు.ఈ ప్రదర్శన కేవలం వినోదానికే పరిమితం కాకుండా, కాలనీలోని ఇతర చిన్నారులను కూడా భారతీయ సాంప్రదాయ కళల వైపు ప్రోత్సహించాలనే ఆలోచనను కలిగించింది.చిన్నారుల అద్భుత ప్రతిభకు గుర్తింపుగా డాక్టర్ పొన్నాల రామయ్య, ఫార్చ్యూన్ రెసిడెన్సీ అధ్యక్షులు బొక్క కుమార్, దండా సంపత్ రెడ్డి, దేశిని శ్రీధర్ గౌడ్, వల్లాల చంద్రమోహన్, కేసుపెద్ది మహేందర్ రాజు, రేనా ఈశ్వర్, బాలరాజు తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులందరినీ బహుమతులతో సత్కరించి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... చిన్నారులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో భరతనాట్య ప్రదర్శనలు ఇచ్చి మంచి పేరు, గుర్తింపు సంపాదించాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు."గణపతి ఉత్సవం ముగిసినా... చిన్నారుల కళా వైభవం మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది."

# యాదాద్రి విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయి ఉత్పత్తి జరగాలి

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో :**

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయి ఉత్పత్తికి కావాల్సిన జీ9 బొగ్గు కొనుగోలుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు అవసరాలు, సింగరేణి సరఫరా చేస్తున్న బొగ్గు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి జీ 9 బొగ్గు అవసరం కాగా, సింగరేణి లో ఆ తరహా బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవనీ, సమీప భవిష్యత్తులోనూ ఆ సంస్థ నుంచి ఉత్పత్తి అయ్యే అవకాశం లేదని అధికారులు సీఎంకు వివరించారు. జీ 9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా దూరంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ఎలా నిర్మించారని సీఎం ప్రశ్నించారు.యాదాద్రి థర్మల్ కేంద్రానికి బొగ్గు సరఫరాతో రాష్ట్రంపై పడే అదనపు భారంపై సీఎం ఆరా తీశారు. నాడు రాజకీయ కారణాలతోనే పిట్ హెడ్ పై కాకుండా దూరంగా నిర్మించారనీ, రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల వరకు అదనపు భారం పడుతోందని అధికారులు సీఎంకు తెలిపారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ 9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేదని అధికారులు వివరించారు. తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టికి సీఎం సూచించారు. సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎమ్‌డీ జ్యోతి బుద్ధ ప్రకాష్, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ డి. కృష్ణ భాస్కర్, టీజీఆర్‌పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ అలీ, జెన్‌కో సీఎమ్‌డీ ఎస్. హరీష్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎమ్‌డీ జితేష్ వి. పాటిల్, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్ రెడ్డి, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ పి.గౌతమ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జూరాల కాల్వలకు సాగునీరు విడుదల

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో :**

ఎల్‌నినోతో ఏర్పడిన నీటిఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన బాటపట్టిన జూరాల ఆయకట్టు రైతులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి శుభవార్త అందింది. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలతో నీటివిడుదలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక సర్కార్ సానుకూల స్పందనతో జూరాల కాల్వలకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు.

**3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు**

జూరాల ఆయకట్టు రైతులు, ఆందోళనలు, రాస్తారోకోలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితానిచ్చాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కీలకమైన జూరాల జలాశయం కింద కృష్ణా జలాలను విడుదల చేయాలని రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తికి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మరోసారి భేటీ అయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడిపై వివరించి నారాయణపూర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరారు. మంత్రుల విజ్ఞప్తికి శివకుమార్ అంగీకరించారు. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక సీఎంకు ఫోన్ చేసి జూరాల దిగువన ఉన్న అవసరాలను వివరించారు. నీటి నిల్వలు తగ్గిపోయిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి నీటి విడుదలకు ఉన్న అవకాశాలపై చర్చించారు. రాష్ట్రం నుంచి మంత్రుల బృందాన్ని పంపుతున్నట్లు డీకేకు వివరించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా డీకేతో మాట్లాడారు. ఈ పరిణామాల నడుమ మంగళవారం బెంగళూరు వెళ్లిన మంత్రుల బృందం నీటివిడుదలపై కర్ణాటక సీఎంకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మరోసారి భేటీ అవుదామని డీకే సూచనతో మళ్లీ జరిగిన సమావేశంలో సానుకూల నిర్ణయం వెలువడింది. పాలమూరు రైతుల కోసం నీటి విడుదలకు అంగీకరించిన డీకే శివకుమార్‌కు తెలంగాణ ప్రజల తరఫున రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య స్నేహభావానికి ఇది చక్కటి నిదర్శనమని పేర్కొన్నారు.

**సాగునీరు విడుదల**

కర్ణాటక సానుకూల నిర్ణయంతో జూరాల జలాశయం కాలువలకు అధికారులు తిరిగి సాగునీటిని విడుదల చేశారు. ఈ నెల 14న జూరాల ఆయకట్టు కింద ఉన్న కుడి, ఎడమ కాలువలకు అధికారులు సాగునీటిని నిలిపేశారు. దీంతో సాగునీటిని వెంటనే విడుదల చేయాలంటూ రైతులు.. గత వారం నుంచి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. అన్నదాతలకు మద్దతుగా ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కూడా ఆందోళనలు చేపట్టాయి. ఈ పరిణామాల మధ్య కర్ణాటక సర్కార్‌తో చర్చలు ఫలించి నీటి విడుదలకు మార్గం సుగమమైంది. ఇదే సమయంలో జూరాలకు స్వల్పంగా వరద పెరిగిందని అధికారులు తెలిపారు. సాగునీటి విడుదలను పునరుద్ధరించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# డప్పు కళాకారులకు టీషర్టుల పంపిణీ

**కాల్వశ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని డప్పు కళాకారులకు టీషర్టులను పంపిణీ చేశారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ జిలకర రామస్వామి జ్ఞాపకార్థం ఆయన కుమారులు జిలకర రాకేష్, జిలకర నిశాంత్,జిలకర శ్రీకాంత్ టీషర్టులను అందజేశారు.సర్పంచ్ తుల మనోహర్ రావు చేతుల మీదుగా డప్పు కళాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మనోహర్ రావు మాట్లాడుతూ...తండ్రి జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు టీషర్టులు అందజేయడం అభినందనీయమన్నారు.స్వర్గీయ జిలకర రామస్వామి డప్పు కళాకారుడిగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో తనదైన సేవలందించారని గుర్తుచేశారు. ఆయన జ్ఞాపకార్థం రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని రాకేష్,నిశాంత్,శ్రీకాంత్‌లను కోరారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు బెజ్జాల సంపత్,సముద్రాల వసంత,రాజేశం,డప్పు కళాకారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీల నియామకంపై సుప్రీం భిన్న తీర్పు

- విస్తృత ధర్మాసనానికి పంపడంపై
- ఇద్దరు న్యాయమూర్తుల మధ్య విభేదం
- రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుపై సీజేఐకి సిఫారసు
- రాజ్యాంగ కేసుల జాప్యంపై సుప్రీం ఆందోళన
- కేంద్రం కోరిన విధంగా కేసును పెద్ద ధర్మాసనానికి పంపాల్సిన అవసరం లేదు
- జస్టిస్ దీపాంకర్ దత్తా

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో :**

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్ల (ఈసీలు) నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం భిన్న తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించాలన్న కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. దీంతో కేసును తగిన సంఖ్యలో న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) ముందుంచాలని ఇద్దరు న్యాయమూర్తులు ఏకాభిప్రాయానికి వచ్చారు.2023లో పార్లమెంట్ ఆమోదించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టంలో సీఈసీ, ఈసీల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రిని చేర్చారు. ప్రస్తుతం ఈ కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, ప్రధాన మంత్రి నామినేట్ చేసిన కేంద్ర మంత్రి సభ్యులుగా ఉంటారు. ఈ మార్పునే పిటిషనర్లు సవాల్ చేశారు.

**స్వతంత్రతపై జస్టిస్ దత్తా అభిప్రాయం**

కేంద్రం కోరిన విధంగా కేసును పెద్ద ధర్మాసనానికి పంపాల్సిన అవసరం లేదని జస్టిస్ దీపాంకర్ దత్తా అభిప్రాయపడ్డారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పని చేయడం మాత్రమే కాకుండా, అది స్వతంత్రంగా పని చేస్తుందనే నమ్మకం ప్రజల్లో కనిపించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రి అదే ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున ప్రధానమంత్రికి వ్యతిరేకంగా స్వతంత్రంగా వ్యవహరిస్తారని ఆశించడం కష్టమని జస్టిస్ దత్తా వ్యాఖ్యానించారు. అటువంటి వ్యవస్థలో తటస్థ సభ్యుడు అందించే స్వతంత్ర ప్రతిస్పందనకు సమానమైన సమతుల్యత ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా ఉండటమే కాకుండా, అది స్వతంత్రంగా ఉందనే భావన కూడా ప్రజల్లో ఉండాలని స్పష్టం చేశారు.

**పెద్ద ధర్మాసనం అవసరమన్న జస్టిస్ శర్మ**

మరోవైపు జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ పిటిషన్లలో గణనీయమైన రాజ్యాంగపరమైన ప్రశ్నలు ఉన్నందున వాటిని పెద్ద ధర్మాసనం తేల్చాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం కనీసం ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశాన్ని పరిశీలించాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇద్దరు న్యాయమూర్తుల మధ్య అభిప్రాయ భేదం ఉన్నప్పటికీ, ఈ వ్యవహారాన్ని మరో చిన్న ధర్మాసనం వద్దకు పంపి, ఆ తర్వాత మళ్లీ రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే ప్రక్రియ వల్ల మరింత జాప్యం జరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. అందువల్ల నేరుగా సీజేఐ వద్దకు పంపి తగిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించింది.

**'అనూప్ బరన్వాల్' తీర్పు నేపథ్యంలో**

ఈ వివాదానికి 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పు కీలక నేపథ్యంగా ఉంది. పార్లమెంట్ చట్టం చేసే వరకు సీఈసీ, ఈసీల నియామకానికి ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, సీజేఐలతో కూడిన కమిటీని సుప్రీంకోర్టు సూచించింది. అయితే అనంతరం పార్లమెంట్ 2023లో కొత్త చట్టం తీసుకువచ్చి సీజేఐ స్థానంలో ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రిని నియామక కమిటీలో చేర్చింది. ఈ మార్పుతో నియామ క కమిటీలో ప్రభుత్వానికి చెందిన ఇద్దరు సభ్యులు, ప్రతిపక్షానికి చెందిన ఒక సభ్యుడు ఉండే పరిస్థితి ఏర్పడిందని పిటిషనర్లు వాదిస్తున్నారు. మరోవైపు, పార్ల మెంట్ తన శాసనాధికార పరిధిలోనే కొత్త నియామక వ్యవస్థను రూపొందించిందని కేంద్ర ప్రభుత్వం వాదించింది. అనూప్ బరన్వాల్ తీర్పు శాసనపరమైన ఖాళీని భర్తీ చేయడానికి మాత్రమే తాత్కాలిక వ్యవస్థను ఏర్పాటు చేసిందని కేంద్రం పేర్కొంది.


**రాజ్యాంగ కేసుల జాప్యంపై సుప్రీం ఆందోళన**

పెద్ద ధర్మాసనాలకు పంపుతున్న రాజ్యాంగపరమైన కేసుల విచారణలో జాప్యం జరుగుతున్న అంశాన్ని కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. కొన్ని రాజ్యాంగపరమైన అంశాలు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయన్న ఆందోళనను ధర్మాసనం వ్యక్తం చేసింది. రాజ్యాంగ కేసుల విచారణ కోసం శాశ్వతంగా ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేసే అంశాన్ని సీజేఐ పరిశీలించాలని కోరింది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం చెల్లుబాటు, ఎన్నికల సంఘం స్వతంత్రతకు రాజ్యాంగపరమైన రక్షణ, నియామక ప్రక్రియలో ప్రభుత్వ-ప్రతిపక్షాల పాత్ర వంటి కీలక అంశాలపై తుది నిర్ణయం ఇక రాజ్యాంగ ధర్మాసనం పరిధిలోకి వెళ్లనుంది.

# డోర్ డెలివరీ...మీ సేవ సర్వీసులు

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో :**

ఇంటి ముంగిటకే మీ సేవ సర్వీసులు పేరిట మీ సేవ డోర్ డెలివరీ సర్వీసెస్‌కు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ ఆర్టీసీ కల్యాణ మండలంలో మంత్రి దీనికి సంబంధించిన పోర్టర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసినా లేదా మీసేవ పోర్టల్ ద్వారా స్లాట్‌ను బుక్ చేసుకున్నట్లయితే మీ సేవ ఎగ్జిక్యూటివ్ ఇంటి వద్దకే వస్తారని పేర్కొన్నారు.ఇంటి వద్దనే జనన లేదా మరణ ధృవీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్లు, ఈసీ కాపీలు, పోలీసు శాఖ సేవలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లు ఇలా మీ సేవ ద్వారా అందించే అన్ని ముఖ్యమైన పౌర సేవల డెలివరీ చేస్తారని మంత్రి వివరించారు. ఇందుకోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు, మీ సేవ వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. తొలి దశలో క్యూర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తామని మంత్రి వివరించారు.



# తీరం దాటనున్న వాయుగుండం

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో :**

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఇవాళ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవాశం ఉందని భారత వాతావరణ కేంద్రం ప్రకటించింది. రేపు, ఎల్లుండి అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడొచ్చని తెలిపింది. ఇవాళ ఉమ్మడి వరంగల్, ఖమ్మంతో పాటు పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన అతిభారీ వర్షాలు కురవొచ్చని, ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, నల్గొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

**పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు**

ఆదిలాబాద్, కుమురంభీం అసిఫాబాద్, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల్లో ఇవాళ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. దీంతో ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక కామారెడ్డి, మెదక్, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం, సిద్దిపేట జిల్లాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు జల్లులు కురవొచ్చని తెలిపింది.ఎల్లుండి ఉమ్మడి ఆదిలాబాద్‌కు అత్యంత భారీ వర్షాలు పడనున్నట్లు ఐఎండీ సూచించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ ప్రకటించింది. ఉమ్మడి కరీంనగర్‌తో పాటు నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురవొచ్చని పేర్కొంటూ ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇక కామారెడ్డి, సిద్దిపేట, జనగాం, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు వాతావరణ శాఖ పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురవనున్నట్లు వాతావరణశాఖ స్పష్టం చేసింది. ఇక ఈనెల 26న ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నట్లు, దక్షిణ జిల్లాల్లో మోస్తరు వానలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. వాయుగుండం పశ్చిమ మధ్య బంగాళ ఖాతం, వాయువ్య బంగాళఖాతంలో కేంద్రీకృతమై ఉందని వాతావారణశాఖ ప్రకటించింది. ఇవాళ రాత్రి నుంచి రేపటిలోగా విశాఖపట్టణం, గోపాలపురం మధ్యలో కళింగపట్టణానికి సమీపంలో తీవ్ర వాయుగుండంగా బలపడి తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

# యూపీఐపై చార్జీతో రగడే..

**తరువాయి భాగం**

ప్రయత్నాలు చేస్తోంది. అయితే దేశంలోని చిరు వ్యాపారులు, చిల్లర వర్తకులు మాత్రం మోడీ సర్కారుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.వాస్తవానికి 2016 ఏప్రిల్‌లో యూపీఐ ప్రారంభమైనప్పుడు లావాదేవీలపై చార్జీలు ఉండేవి. 2020 జనవరి నుంచి యూపీఐని ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చారు. కరోనా కాలంలో, ఆ తర్వాత డిజిటల్ చెల్లింపుల వినియోగం భారీగా పెరిగింది. ప్రజలు నగదుకు బదులుగా మొబైల్ ద్వారా చెల్లింపులు చేయడం సాధారణమైంది. చిన్న మొత్తాల చెల్లింపులు కూడా సులభంగా జరిగే పరిస్థితి ఏర్పడింది. యూపీఐని నిర్వహించడం, సురక్షితంగా ఉంచడం, కొత్త సాంకేతికతలకు అనుగుణంగా మార్పులు చేయడం వంటి వాటికి నిరంతరం వ్యయవుతుందని కేంద్రం వాదిస్తోంది. అందువల్ల కొంతమంది వ్యాపారుల లావాదేవీలపై పరిమిత ఛార్జీ విధించడం ద్వారా ఆ ఖర్చులో కొంత భాగాన్ని భర్తీ చేయాలన్న వాదనతో తన నిర్ణయాన్ని సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తోంది.అయితే యూపీఐపై చార్జీ విధించడంపై తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఉచితంగా యూపీఐ అందుబాటులో ఉండటం వల్ల నగదు వినియోగం తగ్గి, డిజిటల్ చెల్లింపులు పెరిగాయి. యూపీఐ వినియోగం మరింత విస్తరిస్తే దాని ద్వారా ఏర్పడే ఆర్థిక ప్రయోజనాలు ప్రభుత్వ సబ్సిడీ కంటే ఎక్కువగా ఉండవచ్చని నిపుణులు చెప్తున్నారు. యూపీఐని దేశంలో విస్తృతంగా వాడటంతో ఈ విధానాన్ని ఇతర దేశాలు కూడా స్వీకరించాయి. అయితే మోడీ సర్కారు విధిస్తున్న చార్జీల నిర్ణయానికి రాజకీయ కోణం కూడా ఉంది. గతంలో ఆర్థికంగా ప్రయోజనకరమైనవిగా భావించిన భూసేకరణ, వ్యవసాయ మార్కెట్, కార్మిక రంగ సంస్కరణలు వంటి అంశాల్లో రాజకీయ వ్యతిరేకత కారణంగా కేంద్రం వెనుకడుగు వేసిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయంగా సున్నితమైన నిర్ణయాలను అమలు చేయడంలో తరచూ జాగ్రత్త వహించింది.అయితే యూపీఐపై ఎండీఆర్ విషయంలో మాత్రం చిన్న వ్యాపారులు, చిల్లర వర్తకుల నుంచి ఇప్పటికే వ్యతిరేకత వస్తోంది. అయినప్పటికీ మోడీ సర్కారు అదేమీ పట్టనట్టుగా ముందుకు సాగుతోంది. యూపీఐపై చార్జీలను ఆరెస్సెస్‌కు అనుబంధ సంస్థగా చెప్పబడే స్వదేశీ జాగరణ్ మంచ్ కూడా వ్యతిరేకించింది. దీంతో ఈ నిర్ణయం కేంద్రంలోని మోడీ సర్కారు ఎదుర్కొనే రాజకీయ ఒత్తిడికి ఒక పరీక్షగా మారిందని విశ్లేషకులు చెప్తున్నారు. యూపీఐపై చార్జీ అమల్లోకి వస్తే దాని ప్రభావం వినియోగదారుల కంటే వ్యాపారులపై ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం నిర్ణయాన్ని కొనసాగిస్తే యూపీఐ నిర్వహణకు అయ్యే ఖర్చును వినియోగదారులపై కాకుండా కొంతమంది వ్యాపారుల ద్వారా భర్తీ చేయాలన్న విధానానికి ప్రాధాన్యం ఇచ్చినట్టవుతుంది. ఒకవేళ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటే చిన్న వ్యాపారుల ప్రయోజనాలు, రాజకీయ ప్రభావాలను పరిగణనలోకి తీసుకున్నట్టవుతుంది. అందువల్ల యూపీఐపై ఎండీఆర్ అంశం కేవలం డిజిటల్ చెల్లింపుల ఛార్జీలకే పరిమితం కాకుండా.. ప్రజా డిజిటల్ మౌలిక వసతుల నిర్వహణ ఖర్చును ఎవరు భరించాలి, ఉచిత సేవలకు ప్రభుత్వం ఎంతకాలం సబ్సిడీ ఇవ్వాలి, వ్యాపారులపై అదనపు భారం ఎంతవరకు ఉండాలి అనే ప్రశ్నలను కూడా ముందుకు తెస్తోంది



# నాగారంలో వరి పంటల క్షేత్ర పరిశీలన

- తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన
- వరి పైరును ఆశించిన బ్యాక్టీరియా ఎండు తెగులు, పాము పొడ తెగులు గుర్తించిన అధికారులు
- సర్పంచ్ పొన్నగంటి కుమార్, మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీ

**కమాన్ పూర్ తెలంగాణ చౌరస్తా:**

కమాన్‌పూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో సర్పంచ్ పొన్నగంటి కుమార్, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) గిరి రామకృష్ణ బుధవారం వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో గిరి రామక్రిష్ణ రైతులతో మాట్లాడుతూ..పైరును ఆశించిన తెగుళ్ల నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు. వర్షాల వల్ల వ్యాపించే బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణకు యూరియా వాడకాన్ని ఆపి, పొలంలో నీటిని తగ్గించడంతో పాటు ప్లాంటోమైసిన్ లేదా స్ట్రెప్టోమైసిన్ పిచికారీ చేయాలని తెలిపారు. అలాగే ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడే పాము పొడ తెగులు అదుపునకు ఎకరాకు 400 మి.లీ. హెగ్జాకోనజోల్ మందును పిచికారీ చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక రైతులు కూడా పాల్గొన్నారు.

# హరిణి అనుమానాస్పద మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- అత్యాచారం, హత్య కోణంలో విచారించి నిందితులను కఠినంగా శిక్షించాలి
- పిడిఎస్ యు, పిఒడబ్ల్యు నాయకుల డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ చౌరస్తా :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఇంద్రపల్లి హరిణి (18) అనుమానాస్పద మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు), ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి.బుధవారం ఈ మేరకు నాయకులు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇంటి ఆవరణలోని స్నానాల గది పక్కన హరిణి మృతదేహం లభించడం, శరీరంపై గాయాల ఆనవాళ్లు ఉన్నట్లు వార్తలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పిఒడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి మృతిపై ఎలాంటి సందేహాలకు తావులేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. సంఘటనా స్థలంలో కీలక ఆధారాలు, వైజ్ఞానిక సాక్ష్యాలు సేకరించడంతో పాటు కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్న అనుమానాలను కూడా పరిశీలనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు.ఒకవేళ దర్యాప్తులో అత్యాచారం గానీ, హత్య గానీ జరిగినట్లు తేలితే నిందితులు ఎంతటి రాజకీయ, ఆర్థిక బలం ఉన్నవారైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం, పోలీసు అధికారులు అండగా నిలిచి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, విచారణ పురోగతిని ఎప్పటికప్పుడు వారికి తెలియజేయాలని కోరారు. మహిళలు, యువతుల రక్షణ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు బుర్ర వీరభద్రం, పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.సరోజిని, జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి పద్మ, ముత్తమ్మ, టి.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- మాజీ కౌన్సిలర్ బండారి రుక్మంగాధర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ చౌరస్తా:**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాలగణపతి సేన ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గోపు వెంకటరమణ, రవీందర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ బండారి రుక్మంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బండారి రుక్మంగాధర్ మాట్లాడుతూ... ఆధ్యాత్మిక మార్గంలో పయనించే వారికి అన్నదానం అత్యంత పవిత్రమైన కార్యం అని అన్నారు. వేల సంవత్సరాల నుండి వస్తున్న మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందన్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డం శాంతిప్రియ, నాయకులు ఏమునూరి శివ, పంది రాజు, రజనీకాంత్, గడ్డం ప్రభాకర్, పవన్, రాకేష్, మనోజ్, కిరణ్, భాస్కర్, నరేష్‌తో పాటు రూప బండారి, మునిగ సుజాత, రాజ్యలక్ష్మి, సౌజన్య, సృజన, స్రవంతి, వరలక్ష్మి, సంధ్య, పావని తదితరులు పాల్గొన్నారు.

# బూడిదగడ్డలో యువకుడి మృతి

- క్షేత్రస్థాయికి పోలీసు బృందం.. వేగవంతంగా దర్యాప్తు
- సమాచారం అందడమే తడవుగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు
- ఏసీ మెకానిక్ అబ్దుల్ హమీద్‌గా గుర్తింపు.. వారం రోజులుగా అదృశ్యం
- మొబైల్ సందేశాలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా పోలీస్ దర్యాప్తు
- అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నాం పోలీస్ అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,తెలంగాణ చౌరస్తా :**



పట్టణ పరిధిలోని బూడిదగడ్డ ప్రాంతంలో ఓ యువకుడి మృతదేహం కలకలం రేపిన ఘటనపై స్థానిక పోలీసులు తక్షణమే స్పందించి ఆధారాలు సేకరించారు. పోలీసు శాఖ అత్యంత వేగంగా ఘటనా స్థలానికి చేరుకుని, ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తును ముమ్మరం చేసింది.

**పోలీసుల వేగవంతమైన చర్యలు:**

బుధవారం బూడిదగడ్డ సమీపంలో దుర్వాసన వస్తోందని మేకల కాపరుల నుంచి సమాచారం అందుకున్న వెంటనే, స్థానిక ఎస్ఐ, సీఐల పర్యవేక్షణలో పోలీసు బృందం క్షణాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకుంది. వెంటనే ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మృతుడిని బూడిదగడ్డకు చెందిన ఏసీ మెకానిక్ అబ్దుల్ హమీద్ (27)గా పోలీసులు నిర్ధారించారు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారు.

**అన్ని కోణాల్లో విచారణ – శాస్త్రీయ ఆధారాల సేకరణ:**

కుటుంబ తగాదాల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయిన హమీద్, గత వారం రోజులుగా కనిపిస్తుండకపోవడంతో పోలీసులు ఆ దిశగా వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు గత రెండు మూడు రోజులుగా పలువురికి తాను చనిపోతున్నానంటూ మొబైల్ సందేశాలు (మెసేజస్) పంపినట్లు స్థానికులు తెలపడంతో, పోలీసు శాఖ సైబర్ సాంకేతిక కోణాల్లోనూ దర్యాప్తు వేగవంతం చేసింది.మరణానికి గల కారణాలను శాస్త్రీయంగా నిర్ధారించేందుకు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు, పోస్టుమార్టం నివేదిక సమగ్ర విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

# హయత్‌నగర్ ఫోక్సో కేసు

- నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష
- 30 వేల జరిమానా

**ఎల్ బినగర్,తెలంగాణ చౌరస్తా:**



మైనర్ బాలికను బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ ఎల్.బి.నగర్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి పద్మావతి తీర్పునిచ్చారు.అలాగే బాధిత బాలికకు రూ.1,00,000 పరిహారం మంజూరు చేశారు.హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసు వివరాల ప్రకారం..యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌కు చెందిన బానోత్ రాజు అలియాస్ జ్యోతి (38) బాధిత మైనర్ బాలికను తన గదికి రప్పించి డబ్బు కోసం ఇతరులతో బలవంతంగా వ్యభిచారానికి పాల్పడేలా చేశాడు.పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి కోర్టులో ఆధారాలు ప్రవేశపెట్టడంతో నేరం రుజువైంది.ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టు డ్యూటీ ఆఫీసర్లు స్టేషన్ సిబ్బందిని హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శంకరయ్య అభినందించారు.



# మోదీ 75వ జన్మదినం సందర్భంగా హయత్‌నగర్‌లో మెగా రక్తదాన శిబిరం..

- పాల్గొన్న ఈటెల రాజేందర్
- కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్ బినగర్,తెలంగాణ చౌరస్తా:**




భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా హయత్‌నగర్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్,బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు,ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ సామా రంగారెడ్డి, హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తి తో పాటు.సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆదర్శవంతమైన పాలన,ఆయన నడిపిస్తున్న సేవా మార్గం దేశ ప్రజలందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని,ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు,బీజేపీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.




# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు
- చామ విజయశేఖర్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్,తెలంగాణ చౌరస్తా;**

కుంట్లూరు డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పెద్ద అంబర్‌పేట్ మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత, భక్తిభావం పెంపొందుతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో అశోక్,శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి అనంతుల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,సభ్యులు,స్థానిక కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తి పారవశ్యంలో మట్టి గణపయ్య నిమజ్జనోత్సవం

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:**

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ,టీపీసీసీ. ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గణపతి నవరాత్రి,ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో,అంగరంగ ,వైభవంగాముగిశాయి.పర్యావరణపరిరక్షణకు ప్రతీకగా, ప్రతిష్ఠించిన శ్రీ మట్టి గణపయ్య నిమజ్జన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.నిమజ్జనానికి ముందు గణపతికి ప్రత్యేక పూజలు,హారతులు,సమర్పించి, వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలు,డప్పు చప్పుళ్లు, గణపతి నామస్మరణల మధ్య శోభాయాత్రను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి,మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడే మట్టి గణపతుల ప్రతిష్ఠాపన ప్రతిఇంటా ,ఆదర్శంగా మారాలని, విఘ్నేశ్వరుడి కృపతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలజీవితాల్లో,సుఖశాంతులు, సుభిక్షం, అభివృద్ధి నిండాలని ఆకాంక్షించారు.ఈ.కార్యక్రమంలో తొర్రూరుపట్టణ, ప్రజాప్రతినిధులు,మండల,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువత, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేశారు.



# వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- మాజీ ఎంపీపీలు కర్నే సుగుణమ్మ సోమయ్య

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:**

వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని మాజీ ఎంపీపీలు కర్నే సుగుణమ్మ సోమయ్య లు అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని 11వ వార్డులోని విక్టరీ యూత్ అసోసియేషన్, ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎంపీపీలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విఘ్నాలు తొలగించి ప్రజల జీవితాల్లో గణనాథుడు సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ఏడవ వార్డును అభివృద్ధి పరుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కర్నె నాగరాజు,ధరావత్ పద్మ కిషన్ నాయక్,స్థానికులు సోమయ్య,చంద్ర మూర్తి, కుమారస్వామి,సందీప్, గణేష్,శీను,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక పక్షపాతి

- తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయాన్ని
- ప్రారంభించిన మధుయాష్కీ గౌడ్

**ఎల్ బినగర్,తెలంగాణ చౌరస్తా:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయి ఉద్యోగ, కార్మిక పక్షపాతి అని వారి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతోందని అల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్,జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని గోషామహల్‌లో జలమండలి గుర్తింపు పొందిన తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యాలయాన్ని బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చక్రధర్ రెడ్డిలతో కలిసి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ..అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది కార్మికులకు కనీస వేతనాలు అమలులోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యతాయుత వైఖరికి నిదర్శనమన్నారు.ఇప్పటికే జలమండలి కార్మికుల సమస్యలను పరిష్కరించామని, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి జరుగుతోందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వథామ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టీ.టీ. రాఘవేంద్రరాజ్, అసోసియేట్ ప్రెసిడెంట్లు అల్లి శ్రవణ్ కుమార్, ఎండీ జహంగీర్,నాయకులు సయ్యద్ అక్తర్ అలీ, ఆనంద్ రెడ్డి,అశోక్, చంద్రశేఖర్, ఎమ్.రాజా,నర్సింగ్ రావు,పి. చంద్రశేఖర్,ఎమ్. రాంచందర్, బి.మహేష్, అజైనాథ్,జైరాజ్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆదివరాహస్వామి మాస కళ్యాణోత్సవ వేడుకలు

- వేద మంత్రోచ్ఛారణల మధ్య భూదేవీ,ఆదివరాహస్వాముల కళ్యాణం
- శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు

**కమాన్ పూర్ తెలంగాణ చౌరస్తా:**

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ స్వయంభూ ఆదివరాహస్వామి క్షేత్రంలో స్వామివారి మాస కళ్యాణోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా,కన్నుల పండువగా సాగాయి. శ్రవణ నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా శ్రీ భూదేవి సమేత ఆదివరాహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంభూ వరాహ మూర్తికి ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చనలు విశేష పూజలు చేశారు. ఆలయంలో ప్రతి నెల శ్రవణ నక్షత్రం రోజున ఈ మాస కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు. వివాహ ప్రాప్తి కోసం, కుజదోష నివారణకు, అలాగే భూసంబంధిత వివాదాలు/సమస్యల నుంచి విముక్తి లభించేందుకు ఈ మాస కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం భక్తుల నమ్మకం. ఈ వేడుకల్లో ఆలయ పాలకమండలి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసం కోర్టుల ఎదుట ఐలు భారీ ధర్నా

- మరణించిన/విశ్రాంత న్యాయవాదుల ప్రయోజనాల నిధి ₹25 లక్షలకు పెంచాలి
- నవ న్యాయవాదులకు నెలకు ₹10,000 భత్యం చెల్లించాలి
- వైద్య సహాయాన్ని ₹5 లక్షలకు పెంచాలి
- తెలంగాణ రాష్ట్ర ఐలు అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ చౌరస్తా :**

కొత్తగూడెం అఖిల భారత న్యాయవాదుల సమాఖ్య (ఐలు) జాతీయ మండలి పిలుపు మేరకు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానం ఎదుట ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో న్యాయవాదులు భారీ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి ఐలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారు పురుషోత్తమరావు అధ్యక్షత వహించగా, ఐలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో వివిధ వృత్తుల్లో పని చేస్తున్న వారికి మరణానంతరం అందుతున్న ప్రయోజనాలతో పోలిస్తే, న్యాయవాదులకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 10 లక్షల సహాయం ఎంతమాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన లేదా విశ్రాంతి పొందిన న్యాయవాదుల కుటుంబాలకు అందే సహాయాన్ని రూ. 25,00,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న న్యాయవాదులకు ప్రస్తుత రూ. 2 లక్షల వైద్య సహాయం అస్సలు సరిపోదని, భీమా వైద్య సహాయాన్ని రూ. 5,00,000లకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.వృత్తిలోకి కొత్తగా వచ్చే జూనియర్ న్యాయవాదులకు ప్రారంభంలో వివాదాలు (కేసులు) రాక, నిత్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున వారికి 5 సంవత్సరాల పాటు నెలకు రూ. 10,00,000ల చొప్పున భత్యం (స్టైఫండ్) ఇవ్వాలని కోరారు. ఈ మూడు ప్రధాన డిమాండ్లను భారత న్యాయవాదుల మండలి (బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) మరియు కేంద్ర న్యాయవాదుల సంక్షేమ నిధి ద్వారా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఈ నిరసనలు చేపట్టినట్లు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐలు జాతీయ మండలి సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ ప్రసంగిస్తూ న్యాయవాదుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలన్నారు.మద్దతు తెలిపిన పలు సంఘాల నాయకులు కొత్తగూడెం జిల్లా న్యాయస్థాన న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కిరణ్ ముదుల్కర్, ప్రధాన కార్యదర్శి జి. మహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు ఎల్. సత్యనారాయణ, వి. నాగిరెడ్డి, జి. రామమూర్తి, కె. నాగేశ్వరరావు, ఎమ్. ఉషారాణిలతో పాటు ఐ.ఏ.ఎల్. బాధ్యులు వై. ఉదయ్ భాస్కర్, భాగం మాధవరావు, న్యాయవాద పరిషత్ బాధ్యులు పి.ఆర్. విఠల్, భారతీయ జనతా పార్టీ న్యాయవిభాగం నాయకులు కాసాని రమేష్ తదితరులు ప్రసంగించి ధర్నాకు పూర్తి మద్దతు ప్రకటించారు.హాజరైన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవాధ్యక్షులు ఎమ్.వి. ప్రసాదరావు, జిల్లా అధ్యక్షులు పి. కిషన్ రావు, నాయకులు కె. పుల్లయ్య, ఆర్. రామారావు, బి. అరుణ్ చంద్, జి.కె. అన్నపూర్ణ, ఎస్. వెంకట నర్సయ్య, టి. రమేష్, యు. అరుణ్, ఎ. రవి కుమార్, డి. రవి కుమార్, పి. రామారావు, పి. రవి వర్మ, పగిడిపల్లి రవి, కె. అభిలాష్, ఎస్. రామారావు, బి. రమేష్, లీలావతి, హిమబిందు పాల్గొన్నారు.అలాగే మణుగూరు న్యాయస్థాన కమిటీ నుంచి పి. భాస్కర్, ఎమ్. శ్రీనివాసరావు, పి. నగేష్ కుమార్, జె. చొక్కారావు,ఇ. రాము,భద్రాచలం న్యాయస్థాన కమిటీ నుంచి కె. శ్రీనివాసరావు, ఎ. అంజలి కుమారి, యు. గౌతమ్ కుమార్,ఇల్లందు న్యాయస్థాన కమిటీ ప్రతినిధి సత్యనారాయణ మరియు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేసిన న్యాయవాదులందరికీ మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఐలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరపున పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



# కమాన్‌పూర్ మండలంలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు

- గుండారం రిజర్వాయర్‌లో నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు
- గ్రామాల్లో భక్తిశ్రద్ధలు, శోభాయాత్రల నడుమ గణనాథులకు వీడ్కోలు



**కమాన్ పూర్ తెలంగాణ చౌరస్తా:**

కమాన్‌పూర్ మండలవ్యాప్తంగా గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలందుకున్న విఘ్నేశ్వరునికి బుధవారం భక్తులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను రంగురంగుల విద్యుత్ కాంతులు, డప్పుచప్పుళ్ళతో శోభాయాత్రగా తరలించి ఘనంగా నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని గుండారం రిజర్వాయర్ వద్ద చుట్టుపక్కల గ్రామాల గణనాథుల నిమజ్జనానికి అధికారులు, స్థానిక నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా సాగేలా లైటింగ్, గజ ఈతగాళ్ల పర్యవేక్షణ, సింగరేణి అధికారుల సాయం తో ఎక్స్కవేటర్ యంత్రాలు, ప్రత్యేక పోలీస్ బందోబస్తును సమకూర్చినట్లు మంథని ఆర్డీవో సురేష్ తెలిపారు . ఈ సందర్భంగా భక్తులు "గణపతి బప్పా మోరియా.. మళ్లీ ఏడు త్వరగా రా" అంటూ జై కొడుతూ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నిమజ్జన ఉత్సవాలు జోరు వానలోనూ అంగరంగ వైభవంగా ముగిశాయి.

# ఈనెల 26న మండల సర్వసభ్య సమావేశం

**కాల్వ శ్రీరాంపూర్,తెలంగాణ చౌరస్తా:**

కాల్వశ్రీరాంపూర్ మండలకేంద్రంలోగల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26న శనివారం రోజున 11:30గంటలకు మండల సర్వసభ్య సమావేశంని నిర్వహిస్తున్నామని మండల ఎంపీడీవో సురేందర్ కుమార్ తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.



# ఎస్సారెస్పీ ఎం22ఆర్ కెనాల్ కాలువలో పూడికతీత

**కాల్వ శ్రీరాంపూర్,తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామంలో గల ఎస్సారెస్పీ ఎం22ఆర్ కెనాల్‌లో పూడికతీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కెనాల్ కాలువ పుడుకతీత పనులకు సహకరించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్,ఉపసర్పంచ్ తిప్పని శ్రావణి శ్రవణ్ కునారం సింగిల్ విండో డైరెక్టర్ నరిగే కుమార్ పాల్గొన్నారు.



# బతుకమ్మ బండకు కొత్త రహదారి

- రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం
- పనులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సైదాపూర్ తెలంగాణ చౌరస్తా :**

మండల కేంద్రంలోని ప్రసిద్ధ బతుకమ్మ బండ ప్రాంతానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడ రహదారి సౌకర్యం లేక స్థానికులు, భక్తులు, సందర్శకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం లభించనుంది. వి.బి.జి. రాంజీ నిధుల నుంచి రూ.20 లక్షలతో మంజూరైన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సైదాపూర్ గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న-సంతోష్ దంపతులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా బతుకమ్మ బండ వద్దకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, సర్పంచ్ మునిగంటి స్వప్న-సంతోష్ దంపతులకు గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. బతుకమ్మ బండ ప్రాంతం మండల కేంద్రంలో ప్రముఖ ప్రదేశంగా ఉన్నప్పటికీ సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు చాలాకాలంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు.

**ఇబ్బందులకు పరిష్కారం**

బతుకమ్మ బండ ప్రాంతంలో రోడ్డు సౌకర్యం కల్పించాలన్న ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.20 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్, సర్పంచ్ దంపతులు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో ఏర్పడే బురద, గుంతల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు ప్రజల రాకపోకలకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ బండకు వచ్చే ప్రజలు, స్థానికులకు రహదారి సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.

**నాణ్యతకు ప్రాధాన్యం**

రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు వారు తెలిపారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం బతుకమ్మ బండ పరిసర ప్రాంతంలో రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ వార్డు సభ్యులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో అన్నదాత స్థానమెక్కడ..?

భారతదేశం ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, 200 సంవత్సరాలు మన దేశాన్ని వలసగా పాలించిన బ్రిటన్ ను కూడా దాటి ముందుకు పోయామని ప్రధాని, కేంద్ర మంత్రులు గొప్పగా చెపుతున్నారు. 2047 నాటికి మన దేశాన్ని ప్రపంచంలోనే శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడం కోసం 'వికసిత్ భారత్' లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని కూడా చెప్పున్నారు. దేశ జనాభాలో సగం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తుండడం, గ్రామీణ ప్రాంతాల్లో ఆ సంఖ్య 70 శాతానికి పైగా ఉండడం,రూపొందించుకున్న రాజ్యాంగం ప్రకారం ఐదు సంవత్సరాలకోసారి ఎన్నికలు జరిపి ప్రభుత్వాలని ఎన్నుకోవాల్సి వున్న కారణంగా వ్యవసాయ రంగం గురించి, రైతు కూలీల అభివృద్ధి గురించి అందరూ మాట్లాడక తప్పటం లేదు.



స్వాతంత్ర్యం పొందిన కాలం నుండి వ్యవసాయ అభివృద్ధి, రైతాంగ అభివృద్ధి అనే మాటలు మాట్లాడని నేతలు లేరు, ప్రణాళికలు వేయని ప్రభుత్వాలు లేవు. స్వాతంత్రం వచ్చిన గత 80 సంవత్సరాల నుండి అమలు చేస్తున్న ఈ ప్రణాళికలు, పథకాలు అన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప రైతు కూలీల నిజ జీవితాలలో మార్పులు తీసుకురాలేదు. ప్రపంచీకరణ విధానాలు, ప్రధానంగా ప్రపంచ వాణిజ్య సంస్థ(WTO)లో భారతదేశం భాగస్వామిగా చేరడం, వ్యవసాయ రంగాన్ని కూడా అందులో చేర్చడానికి అంగీకరించడం మన మెడకు ఉరి తాడుగా మారింది. అప్పటినుండి రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల బారిన పడటం పెరుగుతూనే వుంది. 1995 నుండి 2018 మధ్యకాలంలో సుమారు నాలుగు లక్షల మంది రైతుకూలీలు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దుస్థితి మరింత పెరిగింది. ఒక్క 2023 సంవత్సరంలోనే 10700 మంది రైతు కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రమాదకరంగా మారిన రైతు కూలీల దుస్థితికి ఇది అద్దం పడుతుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చింది. వాటిని అమలు చేయకపోగా రైతు కూలీలకు నష్టకరమైన కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలను ముందుకు తెచ్చింది. కరోనా కాలంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు రైతుల కోపాగ్నికి కారణమయ్యాయి. ఢిల్లీ కేంద్రంగా రైతాంగం సంవత్సర కాలానికి పైగా సాగించిన సమరశీల పోరాటం ఫలితంగా మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, కనీస మద్దతు ధర చట్టం కోసం ఒక కమిటీని వేసింది. ఐదు సంవత్సరాలు గడిచినా అది ఇసుమంత కూడా ముందుకు సాగలేదు. పైగా మరో రూపంలో వాటిని తీసుకురావడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అందులో భాగంగానే డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్, నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెట్, జాతీయ సహకార విధానం పేరుతో కార్పొరేట్ అనుకూల చట్టాలను తీసుకువచ్చింది. రైతులకు తీవ్ర నష్టం కలిగించి కార్పొరేట్ శక్తులకు లాభం కలిగించేందుకు ఇప్పుడు నూతన విద్యుత్ బిల్లు, విత్తన బిల్లులను సిద్ధం చేసింది. ఇప్పటికే విత్తన రంగంలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ ఇప్పుడు విత్తనాలపై బహుళ జాతి సంస్థల ఆధిపత్యాన్ని సుస్థిరం చేయడానికి విత్తన బిల్లులో అవకాశం కల్పించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించటంతో పాటు వ్యవసాయ రంగానికి, ఇతర పేద వర్గాలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకాలకు మంగళం పాడేందుకు డిస్కంల ఏర్పాటును,విద్యుత్ బిల్లును ముందుకు తెస్తున్నారు.అటవీ సంరక్షణ నియమాలు కూడా ఆదివాసి రైతుకూలీలకు, వారి హక్కులకు భంగం కలిగించేవే. ఒకవైపు రైతు కూలీల కనీస హక్కులు, సబ్సిడీలను రద్దు చేస్తూ వ్యవసాయ రంగంలో కార్పొరేట్ల చొరబాటుకు బాటలు వేస్తూ దానినే వ్యవసాయ రంగ అభివృద్ధిగా చెపుతున్నారు.

ఇప్పటికే భారత రైతాంగం రుణభారంతో కునారిల్లుతున్నారు. 52 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయని గణాంకాలు తెలియజేస్తున్నాయి. వారిని అప్పుల ఊబి నుండి బయట పడవేయడానికి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు శూన్యం. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 20 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ కంపెనీల అప్పులను రద్దు చేసింది. వారికి ప్రతి సంవత్సరం రెండు లక్షల కోట్లకు పైగా పన్ను రాయితీలిస్తుంది.కవలం 5 లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తే దేశంలోని రైతులను అప్పుల భారం నుండి బయటపడేయవచ్చు. కేంద్రం అలాంటి పని చేయకపోగా రాష్ట్రాలు ఎన్నికల హామీలలో భాగంగా అరకొరగా రైతుల రుణమాఫీ పథకాలు ప్రకటిస్తుంటే వాటి వల్ల బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయని కేంద్ర మంత్రులు గగ్గోలు పెడుతున్నారు. ఒకవైపు బడా కార్పొరేట్ శక్తులకు భారీ రాయితీలు ఇస్తూ రైతు కూలీలకు మొండి చేయి చూపుతూ కేంద్ర ప్రభుత్వం రైతు కూలీల అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా వుంది.


**స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు మనకు మేలు చేస్తాయా?**

ఇటీవల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోను, యూరోపియన్ దేశాలతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నది. ఈ ఒప్పందాల వల్ల మన రైతులకు లాభం జరుగుతుందని ఊదరగొడుతున్నారు. ప్రపంచంలోనే వ్యవసాయ రంగానికి అత్యధిక సబ్సిడీలు ఇస్తున్న దేశం అమెరికా. అమెరికా రైతు సగటున 464 ఎకరాలలో సేద్యం చేస్తూ సుమారు ఆరు లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం నుండి పొందుతున్నాడు. అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలలో 25% నుండి 60 శాతం వరకు ప్రభుత్వ నుండి రాయితీలు పొందుతుండగా మన దేశంలో అది కేవలం 4% మాత్రమే. ఎరువులపై సబ్సిడీని ఎత్తివేస్తూ, వ్యవసాయ రంగానికి బడ్జెట్లో కోతలు విధిస్తూ రైతాంగం నెత్తిపై పెను భారం మోపుతున్న మన ప్రభుత్వం విదేశీ ఉత్పత్తులతో 'స్వేచ్ఛగా' పోటీ పడమంటున్నారు. భారీ సబ్సిడీలతో సేద్యం చేస్తున్న దేశాల ఉత్పత్తులు తక్కువ ధరకే మన మార్కెట్ ను ముంచెత్తుతుంటే వాటితో పోటీ పడమంటున్నారు .ప్రభుత్వానికే ఎదురు సబ్సిడీలు ఇస్తూ అప్పుల ఊబిలో దిగబడి చావలేక, బ్రతకలేక వ్యవసాయం చేస్తున్న మన రైతులకు అది సాధ్యం కానిపని. పైగా అమెరికా లాంటి అగ్ర రాజ్యాల ఆదేశాలకు లొంగి విదేశీ వ్యవసాయ ఉత్పత్తులపై 113% వరకు సుంకాలు వేసే అవకాశం ఉన్నా వాటిని అతి తక్కువ శాతానికి, చివరకు జీరో సుంకాలకు అనుమతించడం మన రైతులను బలిపీఠంపై ఎక్కించడమే. ఇప్పటికే భారతీయ పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మనం ఎగుమతులు చేస్తున్న ఆహార వాణిజ్య ఉత్పత్తులను కూడా భారీ స్థాయిలో దిగుమతులు అనుమతించడంతో మన వ్యవసాయ రంగ కోలుకోలేని విధంగా నష్టపోతున్నది. తెగ బలిసిన ఆబోతుల తో బక్క చిక్కిన లేగ దూడలు పోటీ పడలేవు. సామ్రాజ్యవాద దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు వారికే లాభం చేస్తాయి. మన రైతాంగాన్ని అవి మరింత సంక్షోభంలోకి, అప్పుల సుడిగుండంలోకి నెట్టి వేస్తాయి.

మన వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర పోషించే వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు లేవు. 80 ఏళ్ల స్వతంత్ర భారతంలో రైతు కూలీల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రత్యేకించి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ పాలనలో వారి పరిస్థితి మరింతగా క్షీణించింది. ఈ స్థితి నుండి రైతు కూలీలను రక్షించడానికి వ్యవసాయంగాన్ని గట్టెక్కించడానికి తగిన ప్రణాళికలు రూపొందించకపోగా ఒట్టిపోయిన వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధికి పాటుపడతున్నామని చెప్పడం ఉత్తమాట. గంపగుత్తగా జిడిపి పెరిగిందని, బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందని ఊదరకొట్టడం కాదు, దేశ జనాభాలో సగ భాగంగా ఉన్న రైతు కూలీలకు దానిలో దక్కిన స్థానమేమిటో చెప్పాలి. ఆకలి సూచీలో దేశం సిగ్గుపడే స్థాయిలో రోజు రోజుకు మన స్థానం దిగజారుతుంది. ఆదివాసీలు, దళితులు, మహిళలు, మైనారిటీలు అభివృద్ధికి నోచుకోకుండా, కనీస హక్కులను కూడా కోల్పోతూ భయం భయంగా బతుకులీడుస్తున్నారు. మరో వైపు అంబానీ, ఆదానీ లాంటి బడా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతూ,చివరకు వ్యవసాయరంగాన్ని కూడా వారికి అప్పగించటానికి పూనుకొంటున్నారు.వారు ప్రపంచ కుబేరులను మించి పోతుంటే సంబరపడుతూ,అదే అభివృద్ధని జబ్బలు చరుచుకొంటున్నారు.కొద్దిమంది కార్పొరేట్ శక్తుల అభివృద్ధి మాత్రమే దేశాభివృద్ధి ఎంతమాత్రం కాదు.వారి సంపదను చూపించి ఇండియా బలమైన ఆర్థిక శక్తిగా అవతరించిందని చెప్పటం ఆత్మ వంచన తప్ప వేరుకాదు. తూర్పు వైపుకు వేలు చూపిస్తూ పడమరకు ప్రయాణం చేసే విధానాలు అమలు చేస్తున్నంత కాలం దేశంలో ప్రజల అభివృద్ధి జరగదు. దేశంలో రైతు కూలీల, అట్టడుగు వర్గ ప్రజల కేంద్రంగా అభివృద్ధి జరిగినప్పుడే అది నిజమైన అభివృద్ధి అవుతుంది.



గౌని ఐలయ్య,
ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
9490700955



# కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ మునీర్

**కాల్వ శ్రీరాంపూర్,తెలంగాణ చౌరస్తా:**

ప్రజలంతా కులమతాలకు అతీతంగా పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ మునీర్ అన్నారు. మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుడికి మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా మునీర్ మాట్లాడుతూ... వినాయక చవితి వంటి పండుగలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కులమత భేదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని సూచించారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారి రమేష్ ,సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ గోలి సుధాకర్ , వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, పద్మశాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు ,పాల్గొన్నారు.